


# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 2001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooksvizag2019@gmail.com
ఫోన్ : 0891-2844000

July 30 - August 05, 2023

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan

సంపుటి : 2 | సంచిక : 77 | పేజీలు : 8



**2వ సారి ఏయూకు విచ్చేసిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి**

**వర్సిటీ చేపట్టిన పలు ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు ప్రారంభం**

**ఆయా ప్రాజెక్టుల విశిష్టతను వివరించిన వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి**

**సీఎం రాకతో పులకించిన వర్సిటీ ఉద్యోగ, విద్యార్థి శ్రేణులు**

**విద్యార్థులకు అభివాదం చేస్తూ ఉత్సాహం నింపిన సీఎం జగన్**

## ఏయూ అభివృద్ధి ప్రాజెక్టులు

# సీఎం ఆవిష్కరణ

**ఏయూ న్యూస్, ఆగస్టు:** ఆంధ్రవిశ్వవిద్మాలయం ప్రగతిలో సరికొత్త చరిత్రకు నాంది పలకనున్న ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఏయూ వీసీ ఆచార్య వీపీజీడీ ప్రసాదరెడ్డి భవిష్యత్ విజన్‌తో వర్సిటీ యంత్రాంగం ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను అభివృద్ధి చేసింది. ఈ నేపథ్యంలో ఇటీవల ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆయా ప్రాజెక్టులను ప్రారంభించేందుకు ఆంధ్రవిశ్వవిద్యాలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ఆయనకు మొక్కను అందజేసి సాదరంగా ఆహ్వానం పలికారు. వర్సిటీ అభివృద్ధి చేసిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టులలో ఒక్కటైన ఎలిమెంట్ (పార్మా ఇంక్యుబేషన్, బయో మానిటరింగ్ హబ్) భవన సముదాయం వేదికగా ముఖ్యమంత్రి ఆయా ప్రాజెక్టులను ప్రారంభించారు. రిమోట్ కంట్రోల్ ద్వారా శిలాఫలకాలను ఆవిష్కరించారు. గత మూడు సంత్సరాలుగా ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధనలు, నూతన ఆవిష్కరణలు, విద్యార్థుల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లక్ష్యంగా 18 ప్రాజెక్టులను చేపట్టి పూర్తిచేసింది. ఇందులోని ప్రతిష్టాత్మక 5 ప్రాజెక్టులను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాజెక్టుల నిర్మాణంలోని విశిష్టత, పనితీరు, భవిష్యత్ ఆవిష్కరణలకు, వర్సిటీ ప్రగతికి దోహదం చేయనున్నతీరును వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి వివరించారు. రూ.130 కోట్లుతో వర్సిటీ ప్రగతితో పాటు విద్యార్థుల భవిష్యత్‌ను ఉన్నతంగా తీర్చిదిద్దే విధంగా ఆయా ప్రాజెక్టులకు రూపకల్పన చేసినట్లు వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్ పార్మా ఇంక్యుబేషన్, బయో మానిటరింగ్ హబ్‌ను సందర్శించారు. అక్కడ చేపట్టబోయే పరిశోధనలు, విద్యార్థులు, పరిశోధకులకు కల్పించిన వసతులను, వీటి ద్వారా విద్యార్థులకు, యువ పరిశోధకులకు సాకారం కానున్న ప్రయోగాత్మక విజ్ఞానం, సమాజానికి, వర్సిటీకి జరిగే లబ్ధి వంటి విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరువాయి 2 లో



రాష్ట్ర విద్యాశాఖ మంత్రి

## బొత్సాను సత్కరించిన వీసీ

**ఏయూ న్యూస్, ఆగస్టు:** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఇటీవల ఆంధ్ర విశ్వవిద్యాలయానికి వచ్చారు. వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి ఆయనకు వర్సిటీ పరిపాలన భవనంలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏయూలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, నూతన ప్రాజెక్టుల ప్రగతిని మంత్రికి వీసీ వివరించారు. వర్సిటీ నిర్వహిస్తున్న పలు ప్రగతి ప్రాజెక్టుల పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఏయూలో జరుగుతున్న ప్రగతిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు మంత్రి బొత్స తెలిపారు. అనంతరం వీసీ ప్రసాదరెడ్డి ఆయన్ని ఘనంగా సత్కరించారు.




## థ్యాంక్యూ సీఎం సార్

**పదవీ విరమణ వయస్సు పెంపుపై ఏయూ ఆచార్యుల హర్షం**

**ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం**

**ఏయూ న్యూస్, ఆగస్టు:** రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల ఆచార్యుల పదవీ విరమణ వయసును 62 నుంచి 65 ఏళ్లుకు పెంచడంపై ఏయూ ఆచార్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీవో 39ని విడుదల చేయడంపై హర్షం తెలుపుతూ ఇటీవల ఏయూలోని స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏయూ డీన్ ఆచార్య టి.షారోన్ రాజు మాట్లాడుతూ విశ్వవిద్యాలయాల్లో ఆచార్యుల కొరతను కొంత వరకు నివారించడానికి ఈ నిర్ణయం దోహదం చేస్తుందన్నారు. ఈ ప్రభుత్వ నిర్ణయంతో




విశ్వవిద్యాలయాలు వాటి ప్రమాణాలు కాపాడుకుంటూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించగలుగుతాయన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షణీయమన్నారు. థ్యాంకూ సీఎం సర్ అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ముఖ్యమంత్రికి ఆచార్యులు కృతజ్ఞతలు తెలిపారు. తరువాయి 4 లో

# ఏయూ అభివృద్ధి ప్రాజెక్టులు
# సీఎం ఆవిష్కరణ




## నాడు ఆహ్వానం
## నేడు ప్రారంభం



▶▶ మొదటి పేజీ తరువాయి

ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా మన విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకునే దిశగా వర్సిటీలు కృషి చేయాలని సూచించారు. ఏయూలో ఈ దిశగా జరుగుతున్న ప్రగతి పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

**రూ.130 కోట్లు... 18 ప్రాజెక్టులు..**

ఏయూలో 18 ప్రాజెక్టులు చేపట్టగా, ఐదింటిని సీఎం తన చేతుల మీదగా ప్రారంభించారు. వీటిలో టెక్ స్టార్టప్‌తో కూడిన ఇంక్యుబేషన్ సెంటర్ (ఆ-హబ్), ఫార్మా ఇంక్యుబేషన్ (ఎలిమెంట్), డిజిటల్ జోన్ మరియు స్మార్ట్ క్లాస్‌రూమ్ కాంప్లెక్స్ (అల్గోరిథం), స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ (ఏయూ సిబ్), ఆక్వాకల్చర్ ఇన్నోవేషన్ స్కిల్ హబ్ ఉన్నాయి. ఆయా ప్రాజెక్టుల శిలాఫలకాలను ఏయూ వీసీ, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పరిశీలించి ఆ ప్రాజెక్టుల విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, మంత్రులు బొత్స సత్యనారాయణ, విడదల రజనీ, అమర్‌నాథ్, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, మేయర్ వెంకటకుమారి, జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర, కలెక్టర్ మల్లికార్జున, జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ, సీపీ త్రివిక్రమ్ వర్మ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు తో పాటు ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణమోహన్, ఏయూలోని అన్ని కళాశాల ప్రిన్సిపల్స్, డీన్స్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.











**ఏయూ న్యూస్, ఆగస్టు:** విశ్వవిద్యాలయానికి 2వ సారి విచ్చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వర్సిటీపై తన అభిమానాన్ని మరోసారి చాటుకున్నారు. గత మే నెలలో ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం విశాఖ వచ్చారు. ఆ సందర్భంగా ఉన్నతవిద్యాశాఖ సమావేశంలో సీఎం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఏయూలో చేపట్టిన ప్రగతి ప్రాజెక్టులను వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ఆయనకు వివరించారు. ఆయా ప్రాజెక్టుల ప్రారంభానికి రావాలంటూ ఆహ్వానించారు. ఈ మేరకు ఇటీవల సీఎం ఏయూకు వచ్చి ఒకే వేదికపై నుంచి ఐదు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు.

## పులకించిన ఆంధ్రవిశ్వవిద్యాలయం



రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి 2వ సారి ఆంధ్రవిశ్వవిద్యాలయానికి రావడంతో వర్సిటీ శ్రేణులు పులకించాయి. విద్యార్థి, ఉద్యోగ శ్రేణులు ముఖ్యమంత్రి రాకపట్ల ఆధ్యంతం ఆనందం వ్యక్తం చేశాయి. విద్యార్థులు ఆయన్ని చూసేందుకు పెద్ద ఎత్తున ఎలిమెంట్ ప్రాంగణానికి తరలివచ్చారు. వర్సిటీలో ఇంజినీరింగ్, ఫార్మసీ కళాశాలకు చెందిన విద్యార్థులతో పాటు ఇతర కళాశాల విద్యార్థులు 1000 మంది ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. వర్సిటీ ఉన్నతాధికారులతో పాటు వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్, డీన్స్, ఆచార్యులు హాజరై ముఖ్యమంత్రితో కరచాలనం చేశారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి వర్సిటీ ప్రిన్సిపల్స్‌ను, సీనియర్ ఆచార్యులను, ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి పరిచయం చేశారు. ఈ సందర్భంగా మహిళ ఆచార్యులు ముఖ్యమంత్రి ని ఘనంగా సత్కరించారు. తిరుగు ప్రయాణం సందర్భంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థులకు అభివాదం చేశారు. ఆయని వాహనం ఫుట్‌రెస్ట్‌పై నిలుచుని విద్యార్థులకు, వర్సిటీ శ్రేణులకు ఆయన అభివాదం చూసుకుంటూ ముందుకు సాగడంతో విద్యార్థులు కేరింతలు కొట్టారు. తొలి నుంచి ఆంధ్రవిశ్వవిద్యాలయం అభ్యున్నతిపై ప్రత్యేక దృష్టిసారిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వర్సిటీ ప్రాంగణానికి 2వ సారి రావడం పట్ల వర్సిటీ వర్గాల నుంచి హర్షతిరేకాలు వ్యక్తమయ్యాయి.



# సీఎం ప్రారంభించిన.. విజనరీ ప్రాజెక్టులు ఇవే...

## ఫార్మా ప్రగతికి..ఎలిమెంట్

ఆంధ్రవిశ్వవిద్యాలయం ఫార్మా ఇంక్యుబేషన్, బయోలాజికల్ మానిటరింగ్ హబ్‌గా ఈ ఎలిమెంట్ భవనాన్ని తీర్చిదిద్దింది. దాదాపు 55 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఫార్మ, బయో, జినోమిక్స్ ఇంక్యుబేషన్, టెస్టింగ్ ల్యాబ్‌గా దీనిని రూ.44 కోట్ల వ్యయంతో నిర్మించారు. ఔషధ రంగంలో నూతన ఆవిష్కరణలు, స్టార్టప్ ఇన్నోవేషన్ ప్రధాన లక్ష్యంగా విద్యార్థులను, యువ పరిశోధకులను ప్రోత్సహించే విధంగా ఏయూ ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ ఎలిమెంట్ లేబరేటరీ విశేష సేవలందించనుంది. ఆంధ్ర విశ్వవిద్యాలయానికి అనుసంధానంగా ఉన్న 33 ఫార్మసీ కళాశాలను కలుపుతూ ఈ ఎలిమెంట్ సేవలను విస్తరించనున్నారు. ఏజెంట్, సురక్ష, లీ ఫార్మా కంపెనీలు త్వరలోనే వాటి కార్యక్రమాలు ప్రారంభించనున్నాయి. దీంతో పాటు బయలాజికల్ మానిటరింగ్ సెల్ నూ కూడా ఇక్కడ అందుబాటులోకి తేమన్నారు. త్వరలోనే దీనికి కావాల్సిన లైసెన్స్ ప్రక్రియ కూడా పూర్తికానుంది. రానున్న రోజుల్లో ఈ ఎలిమెంట్ ఫార్మా ఆవిష్కరణలకు, జీవజాల పరిశోధనలకు కేంద్రంగా మారుతుందని వర్సిటీ వర్గాలు వెల్లడించాయి ఈ నేపధ్యంలో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును సీఎం చేతుల మీదగా ఆవిష్కరింపజేశారు.






## ఆవిష్కరణలకు..ఆ హబ్

ఆంధ్రవిశ్వవిద్యాలయం వర్సిటీ ఇంజినీరింగ్ విద్యార్థులను ఆవిష్కర్తలుగా, భవిష్యత్ పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే వేదికగా ఈ ఆ హబ్‌ని తీర్చిదిద్దారు. ఇంజినీరింగ్ కళాశాలలో 30 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో రూ.21 కోట్ల వ్యయంతో దీనిని నిర్మించారు. దీనిలో ఇప్పటికే 121 స్టార్టప్‌లు పనిచేస్తుండగా వీటిలో 114 వరకు స్టార్టప్ సంస్థలు ఆర్థిక వనరులను సృష్టించే స్థాయికి చేరుకున్నాయి. ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానం ఎదురుగా ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ సెల్ పేరిట ఈ అధునాతన ఆ హాబ్ భవనాన్ని నిర్మించారు. ఒక్కో ఫ్లోర్ ఒక్కో డిజైన్తో, సుజనాత్మకతతో 5 ఫ్లోర్ల ఈ భవన నిర్మాణం జరిగింది. ఈ హబ్ లో 121 స్టార్టప్ కంపెనీలు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు, ఆవిష్కరణలకు కృషి చేస్తున్నాయి. ప్రస్తుతం వందల మంది విద్యార్థులు సరికొత్త ఆవిష్కరణలు దిశగా నిరంతరం శ్రమిస్తున్నారు. వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ఆయని మార్కు విజన్‌లో భాగంగా ప్రతిష్టాత్మకమైన ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. ఆమెరికాలోని సిలికాన్ వ్యాలీ తరహాలో నూతన ఆవిష్కరణలకు ఏయూను కేంద్రంగా నిలపాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. వర్సిటీకి కావాల్సిన నిధులు సైతం వర్సిటీ ఇంటర్నల్‌గానే సమకూర్చుకోవాలనే సంకల్పానికి భవిష్యత్‌లో ఈ ఆ హబ్ ద్వారా మంచి సహకారం అందనుంది.

## ఆన్‌లైన్ సేవలకు...ఆల్గారిథం

ఆంధ్రవిశ్వవిద్యాలయం డిజిటల్ జోన్, స్మార్ట్ క్లాస్‌రూం కాంప్లెక్స్‌గా ఈ భవనాన్ని అందుబాటులోకి తెచ్చింది. దీనికి అల్గారిథంగా వర్సిటీ నామకరణం చేసింది. ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం ఎదురుగా 60 వేల చదరపు అడుగుల విస్తీర్ణంతో రూ.35 కోట్ల వ్యయంతో దీనిని నిర్మించారు. ఈ భవనంలో 250 మంది కూర్చునే సామర్థ్యం కలిగిన సెమినార్ హాళ్లు 2, స్మార్ట్ క్లాస్ రూమ్‌లు 15, ఆన్‌లైన్ పరీక్షల నిర్వహణకు ఉపయుక్తంగా 500 కంప్యూటర్లతో కూడిన ఒక పూర్తి అంతస్థు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. భవిష్యత్‌లో డిజిటల్ సేవలు విస్తరించనున్న నేపథ్యంలో ఈ ఆల్గారిథమ్ ఈ-కాంప్లెక్స్ వర్సిటీ తలమానికి కానుంది. రోజు రోజుకి సాంకేతికత ఆవశ్యకత పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్తులో వచ్చే ఆన్లైన్ అవసరాల కోసం ఆల్గారిథం పేరట వర్సిటీ ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు రూపకల్పన చేసింది. జేఈఈ, నీట్ వంటి జాతీయ పరీక్షలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాలకు నిర్వహించే ఆన్లైన్ పరీక్షలకు ఈ భవనం సేవలందించనుంది. దీంతో పాటు ఆర్కిటెక్చర్ పరంగా భిన్నంగా ఈ భవనాన్ని నిర్మించారు.





## అక్వారంగంలో ఇన్నోవేషన్‌కు.. అవంతి

బీచ్‌రోడ్డులో ఆంధ్రవిశ్వవిద్యాలయం అవంతి ఆక్వాకల్చర్ ఇన్నోవేషన్ అండ్ స్కిల్ హబ్‌గా 12 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేసింది. ప్రధానంగా ఆక్వారంగంలో ఇన్నోవేషన్‌కు అవంతి సీ ఫుడ్స్ సంస్థ సహకారంతో ఈ ప్రాజెక్టును నిర్మించారు. తొలి దశలో దాదాపు రూ.11 కోట్ల వ్యయంతో అవంతి సీఫుడ్స్ సంస్థ పనులు పూర్తిచేసింది. అవంతి ఫౌండేషన్‌తో ఏయూ చేసుకున్న అవగాహన ఒప్పందంలో భాగంగా మెరైన్ ఫార్మింగ్ రంగంలో విద్యార్థులకు నైపుణ్య శిక్షణ, ఎంటర్‌ప్యూనర్‌షిప్‌ను ప్రోత్సహించే దిశగా ఈ కేంద్రం సేవలు అందించనుంది. ఈ కేంద్రం ద్వారా శిక్షణ పొందిన వర్సిటీ విద్యార్థులు మంచి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. వర్సిటీలోని సైన్స్ కళాశాల పరిధిలో పలు విభాగాల విద్యార్థులకు ఉద్యోగ ఉపాధి, ఆవిష్కరణలకు ఈ కేంద్రం వేదికగా నిలవనుంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వర్సిటీ ఉన్నతాధికారులతో కలిసి ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును ఇటీవల ప్రారంభించారు.

# భావి వ్యాపారవేత్తలకు బాట .. సిబ్

ఆంధ్రయూనివర్సిటీ 'స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్' (ఏయూ సిబ్)ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించింది. 25 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏయూ అవుట్ గేట్ సమీపంలో ఈ భవనం నిర్మించారు. వినూత్న ఆర్కిటెక్చర్‌తో రూ.15 కోట్లు దీని నిర్మాణం జరిగింది. సిబ్ నిర్వహణకు ఐఐఎం విశాఖపట్నంతో ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్రత్యేక అవగాహన ఒప్పందం చేసుకుంది. ఇంటర్నేషనల్ బిజినెస్, అనలటిక్స్ రంగాలలో బ్యాచిలర్, పీజీ కోర్సుల ఈ సిబ్ ద్వారా అందించనున్నారు. ఈ కోర్సుల నిర్వహణకు సంబంధించి ఐఐఏఎం ఆచార్యులు సిబ్ విద్యార్థులకు పాఠ్యాంశాల బోధన చేయనున్నారు. సిబ్ నిర్వహణలో భాగంగా దేశంలో ఐఐఏంలతో తొలిసారి ఎంఓయూ చేసుకున్న స్థానిక వర్సిటీగా ఏయూ నిలిచింది. ఐఐటీలు, ఐఏఎంలకు దీటుగా వర్సిటీ విద్యార్థులను ఉన్నత వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ ను అందుబాటులోకి తెచ్చింది. ఎంబీఏ కోర్సును సైతం దేశంలోనే తొలిసారి అందుబాటులోకి తెచ్చిన విశ్వవిద్యాలయంగా ఏయూకు రికార్డు ఉంది. దీంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇటీవల ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును వర్సిటీ ఉన్నతాధికారులతో కలిసి ప్రారంభించారు.









# దృష్టి సమస్యల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఆవిష్కరణ

## పుస్తకాన్ని ఆవిష్కరించిన వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



**ఏయూ న్యూస్, ఆగస్టు:** ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్య విభాగాధిపతి డాక్టర్ టి.షారోన్ రాజు, విభాగ అధ్యాపకులు డాక్టర్ ఎం.వి.ఎస్.ఎస్ ప్రకాష రావులు సంయుక్తంగా రచించిన 'కరికులం ఫర్ విజువల్లీ చాలెంజ్డ్' పుస్తకాన్ని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి గురువారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఆర్ట్స్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ.నరసింహా రావు, డాక్టర్ ప్రవీణ దేవి తదితరులు పాల్గొన్నారు. పుస్తకావిష్కరణ అనంతరం ఏయూ వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి పుస్తక రచయితలను అభినందించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు ఉపయుక్తంగా పాఠ్యప్రణాళిక రచన చేయడం మంచి పరిణామమన్నారు. ఇటువంటి పుస్తకాలు మరిన్ని రచించాలని సూచించారు. పుస్తక రచయిత డాక్టర్ టి.షారోన్ రాజు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన దృష్టిలోపం కలిగిన విద్యార్థులకు విద్యను అందించడం, వారు స్వశక్తితో ఎదిగే విధంగా తీర్చిదిద్దడం ఎంతో అవసరమన్నారు. తద్వారా వారిని విలువైన మానవ వనరులుగా తయారు చేయడం సాధ్యపడుతుందన్నారు. ఇటువంటి విద్యార్థులకు ప్రత్యేకమైన కరికులం అవసరమన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని, విద్యార్థుల అవసరాలు, సమస్యలు తెలుసుకుని వాటిని పూర్తిచేసే విధంగా అవసరమైన కరికులం రూపకల్పన చేసామన్నారు. బ్రెయిలీ ఉపకరణాలు, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్స్, క్రీడా,సాంస్కృతిక కార్యక్రమాల ప్రాధాన్యత, ఆవశ్యకత, స్వీయ నైపుణ్యాలు పెంపొందించడం తదితర అంశాలను పుస్తకంలో విపులీకరించారు.

# సాధన చేస్తే సాధ్యంకానిది లేదు

## ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్



**ఏయూ న్యూస్, ఆగస్టు:** నిత్యం క్రమపద్ధతిలో సాధన చేస్తే సాధ్యం కానిది లేదని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ అన్నారు. గురువారం ఏయూ ఆలుమ్ని సమావేశ మందిరంలో ప్లేస్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన విదేశీ విశ్వవిద్యాలయాలలో ప్రవేశాలు, అవగాహన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ ఆంగ్ల సామర్థ్య పరీక్షల్లో సాధించే మార్కులు ప్రవేశాలు, స్కాలర్‌షిప్‌పై ఎంతో ప్రభావం చూపుతాయని పలు ఉదాహరణలతో వివరించారు. ఆంగ్ల భాషపై పట్టు సాధించాలంటే ఆరు నెలల కాలం కష్టపడాలని తెలిపారు. ఇతరులతో పోల్చుకోవడం మానివేయాలని, మన సామర్థ్యాలను బలోపేతం చేసుకోవడానికి ఆలోచన చేయాలని సూచించారు. అనంతరం అమెరికా విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్య అవకాశాలు, ప్రవేశాల విధానం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ అధికారి వి.ఆర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఐపిఆర్‌లో ఆన్‌లైన్ సర్టిఫికేట్ కోర్సు ప్రారంభం

**ఏయూ న్యూస్, ఆగస్టు:** ఆంధ్ర విశ్వవిద్యాలయం డిపిఐఐటి-ఐపిఆర్ చైర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఐపిఆర్‌పై వారం రోజుల ఆన్‌లైన్ శిక్షణ తరగతులను ఆగస్టు 21 నుంచి 26 వతేదీ వరకు నిర్వహిస్తున్నారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి గురువారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. అండర్ స్టాండింగ్ పేటెంటింగ్ సిస్టమ్స్ ఇన్ ఇండియా అంశంపై వారం రోజుల ఆన్‌లైన్ కోర్సును నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, డిపిఐఐటి-ఐపిఆర్ చైర్ ప్రొఫెసర్ హెచ్.పురుషోత్తం, ఐపిఆర్ అటార్నీ యు.అశోక్ హేమంత్, సిఐపిఆర్ డాక్టర్ డి.హరిత తదితరులు పాల్గొన్నారు. శిక్షణ తరగతుల సమన్వయకర్త ఆచార్య హనుమంతు పురుషోత్తం మాట్లాడుతూ శిక్షణ తరగతుల ప్రారంభోత్సవంలో ఐఐటి-జోధ్‌పూర్ అడ్జంక్ట్ ప్రొఫెసర్ ప్రబుధ గంగూలీ కీలకోపన్యాసం చేస్తారన్నారు. విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులు,



స్టార్టప్‌లు స్థాపించే వారికి ఈ కోర్సు ఎంతగానో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. ఆసక్తి కలగిన వారు పూర్తి వివరాలను ఏయూ వెబ్‌సైట్ నుంచి, 9599229217 నంబర్ల నుంచి పొందవచ్చునన్నారు.

# థ్యాంక్యూ సీఎం సార్

▶▶ మొదటి పేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య విజయ్ మోహన్, అకడమిక్ డీన్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, రీసెర్చ్-డెవలప్మెంట్ డీన్ ఆచార్య కె.బసవయ్య, తెలుగు విభాగాధిపతి జర్ర అప్పారావు, చీఫ్ లైబ్రేరియన్ పి. వెంకటేశ్వర్లు, వార్డెన్లు ఆచార్య కె.రమేష్ బాబు, ఆచార్య ఎ.పల్లవి, ఆచార్య వెంకట రావు, డాక్టర్ ఎన్.ఎం.యుగంధర్, సి.వి. నాయుడు, అరుణ్ కుమార్, లిల్లీ గ్రేస్, గజపతిరాజు, రామకృష్ణ. జి.శాంతారావు, తదితరులు పాల్గొన్నారు.



# ఈ వారం డాక్టరేట్లు

## సంగీత విభాగంలో ధనుంజయరావుకు ఏయూ డాక్టరేట్



**ఏయూ న్యూస్, ఆగస్టు:** ఆంధ్రవిశ్వవిద్యాలయం సంగీత విభాగం పరిశోధక విద్యార్థి, సినీ గాయకుడు ఎస్. ధనుంజయరావు ఏయూ డాక్టరేట్ లభించింది. సంగీత విభాగం ఆచార్యులు కె.సరస్వతీ విద్యార్థి పర్యవేక్షణలో ' ది యూసేజ్ ఆఫ్ మ్యూజికల్ ఇనుస్ట్రుమెంట్స్ వీణ, వయలిన్, ఫ్లూట్ ఇన్ తెలుగు ఫిలిం మ్యూజిక్ ఫ్రం 1960 టు 2020 అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. 1960-2020 సంవత్సరాల మధ్యకాలంలో తెలుగు సినీ సంగీతంలో వీణ, వయోలిన్, వేణువుల వినియోగం అనే అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. బుధవారం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి డాక్టరేట్ ఉత్తర్వులను ధనుంజయ్ స్వీకరించారు. ఈ సందర్భంగా ధనుంజయ్‌ని పలువురు ఆచార్యులు, పరిశోధకులు అభినందించారు.

## కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్‌లో కస్సాహున్ టఫేస్ కెనేని డాక్టరేట్



**ఏయూ న్యూస్, ఆగస్టు:** ఆంధ్రవిశ్వవిద్యాలయం కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ విభాగంలో పరిశోధన చేసిన కస్సాహున్ టఫేస్ కెనేనికి డాక్టరేట్ లభించింది. ఈసందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఛాంబర్‌లో కస్సాహున్ టఫేస్ కెనేనికి పిహెచ్‌డి ప్రొసీడింగ్ అందించి అభినందనలు తెలిపారు.

## సోషియాలజీలో మురళికి ఏయూ డాక్టరేట్




**ఏయూ న్యూస్, ఆగస్టు:** ఆంధ్రవిశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్, కామర్స్, సోషియాలజీ విభాగంలో పరిశోధన చేసిన జి. మురళికి ఏయూ డాక్టరేట్ లభించింది. ఈసందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఛాంబర్‌లో మురళికి పిహెచ్‌డి ప్రొసీడింగ్‌ను ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రసాదరెడ్డి అందించి అభినందనలు తెలిపారు. ఏయూ సోషల్ వర్క్ విభాగంలో విజయవంతంగా పరిశోధన చేసిన మురళిని ఆ విభాగం ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు అభినందనలు తెలియజేసారు. ఈసందర్భంగా మురళి మాట్లాడుతూ తన పరిశోధన కు ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి అవార్డు సర్టిఫికేట్ ను అందించిన సందర్భంగా అభినందనలు తెలియజేసారు.




## మెరైన్ ఇంజనీరింగ్‌లో సత్యనారాయణకు ఏయూ డాక్టరేట్

**ఏయూ న్యూస్, ఆగస్టు:** ఆంధ్రవిశ్వవిద్యాలయం మెరైన్ ఇంజనీరింగ్ లో పరిశోధన చేసిన కె. సత్యనారాయణకు ఏయూ డాక్టరేట్ లభించింది. ఈసందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఛాంబర్‌లో కె.సత్యనారాయణకు పిహెచ్‌డి ప్రొసీడింగ్ అందించి వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రసాదరెడ్డి అభినందనలు తెలిపారు. సత్యనారాయణ పరిశోధన మెరైన్ ఇంజనీరింగ్ విజయవంతగా చేసినందుకు విభాగం ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## కంప్యూర్ సైన్స్ ఇంజనీరింగ్‌లో నాగభూషణంకు ఏయూ డాక్టరేట్

**ఏయూ న్యూస్, ఆగస్టు:** ఆంధ్రవిశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ లో పరిశోధన చేసిన వి. నాగభూషణంకు ఏయూ డాక్టరేట్ లభించింది. ఈసందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఛాంబర్‌లో నాగభూషణంకు పిహెచ్‌డి ప్రొసీడింగ్ అందించి వైస్ ఛాన్సలర్ ప్రసాదరెడ్డి అభినందనలు తెలియజేశారు. అలాగే విభాగం ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు నాగభూషణంను అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న నాగభూషణం కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్‌లో పరిశోధనకు సహకరించి, ప్రోత్సాహం కల్పించిన ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రసాదరెడ్డికి ధన్యవాధాలు తెలిపారు.




# వృత్తి నైపుణ్యం, వ్యక్తిత్వ వికాసంపై సదస్సు

## ప్రిన్సిపాల్ ఆచార్య నరసింహారావును సత్కరించిన ఆచార్యులు




**ఏయూ న్యూస్, ఆగస్టు:** ఆంధ్ర విశ్వవిద్యాలయం సోషల్ వర్క్ విభాగంలో విద్యార్థులకు, పరిశోధకులకు ఉపయుక్తంగా వృత్తి నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసంపై మూడు రోజుల సదస్సు నిర్వహించారు. ఆర్ట్స్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎ.నరసింహారావు ఈ సదస్సును ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంతో మమేకపై విద్యార్థులు పని చేయాలన్నారు. సమా జానాభివృద్ధికి దోహదపడే కోర్సుల్లో సోషల్ వర్కు ఒకటన్నారు. సమాజ సమస్యలకు అర్థవంతమైన పరిష్కారాలు చూపాలన్నారు. దీనికి భావ ప్రసార, వృత్తి, బృంద నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు కలిగి ఉండటం ఎంతో అవసరమన్నారు. విభాగ పూర్వ విద్యార్థి, టాటా గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ సలహాదారు డాక్టర్ జె.ప్రసాద్ మాట్లాడుతూ విభిన్న సంస్థల్లో పనిచేసే సమయంలో శాఖలు, వ్యక్తులను సమ న్వయం చేస్తూ నిర్దేశిత లక్ష్యాలను సాధించే అంశాలను వివరించారు. విశ్రాంత ఆర్జేడీ రాములు, ఏయూ దూరవిద్య కేంద్రం సంచాలకుడు ఆచార్య కె. విశ్వేశ్వరరావు, ఆచార్య పి. అర్జున్, సోషల్ వర్క్ విభాగాధిపతి ఆచార్య ఎస్.హరనాథ్, ఐఏఎస్ఈ ప్రిన్సిపాల్ ఆచార్య టి. శోభశ్రీ తదితరులు ప్రసంగించారు. మూడు రోజుల పాటు జరిగే సదస్సు విద్యార్థులు విభిన్న నైపుణ్యాలపై అవగాహన కల్పించనున్నారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ అబ్రహం, డాక్టర్ పుష్ప లత, డాక్టర్ ఆశాకిరణ్ సమన్వయం చేశారు.



# పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ప్రిన్సిపాల్



**ఏయూ న్యూస్, ఆగస్టు:** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల పరిధిలోని పరీక్ష కేంద్రాలను ఆర్ట్స్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ. నరసింహారావు బుధవారం ఆదయం పరిశీలించారు. బిఈడి పరీక్షలు జరుగుతున్న పరీక్ష కేంద్రాలను పరిశీలించి, పరీక్షలు నిర్వహిస్తున్న విధానం ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించడంపట్ల అధికారులను అభినందించారు. కార్యక్రమంలో విద్య విభాగాధిపతి ఆచార్య టి. షారోన్ రాజు పాల్గొన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ ఆర్ట్స్ కళాశాల లోని పలు విభాగాలలో అకస్మికంగా తనిఖీలు చేసారు. తరగతులు జరుగుతున్న విధానం ప్రత్యక్షగా పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి, తరగలుల నిర్వహణపై వారి అభిప్రయాలను తెలుసుకున్నారు.

# నాయకులు- లక్షణాలు అంశంపై సదస్సు

**ఏయూ న్యూస్, ఆగస్టు:** మేనేజ్మెంట్ విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా మారడానికి విభిన్న నైపుణ్యాలను సంపాందించుకోవాలని తమిళనాడులోని కేంద్రీయ విశ్వవిద్యాలయం మేనేజ్మెంట్ విభాగాధిపతి ఆచార్య ఏ చంద్రమోహన్ అన్నారు. బుధవారం ఆంధ్ర విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ ప్రాంగణంలో విద్యార్థుల ఉద్దేశించి "విజయవంతమైన పారిశ్రామికవేత్తలు, నాయకులు– లక్షణాలు' అనే అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ చంద్రమోహన్ మాట్లాడుతూ వ్యక్తి విజయాలలో కమ్యూనికేషన్ అనేది ఎంతో ముఖ్య భూమిక పోషిస్తుందని చెప్పారు. మేనేజ్మెంట్ విద్యను అభ్యసించే వ్యక్తి కలిగి ఉండే సామర్థ్యాలలో కమ్యూనికేషన్ ఒకటిగా భావించడం జరుగుతుందని అన్నారు. ఒక వ్యక్తి నాయకుడిగా ఎదగడానికి, పారిశ్రామికవేత్తగా అభివృద్ధి చెందడానికి భావ ప్రసార నైపుణ్యాలు ఎంతో అన్నారు. వినడం, మాట్లాడడం, రాయడం ఈ మూడు లక్షణాలు నాయకత్వానికి మూల స్తంభాలుగా నిలుస్తాయని వీటిని మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏయూ స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ సారాబంది, ఆచార్య కికి చాంద్ బిఎ, ఎంబీఏ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆచార్య చంద్రమోహన్‌ను సత్కరించారు.



# నైపుణ్యాలపై విద్యార్థులకు అవగాహన




**ఏయూ న్యూస్,ఆగస్టు** ఆంధ్ర విశ్వవిద్యాలయం జరగమన్నాయని పేర్కొ ప్రభుత్వ పాలన, రాజనీతిశాస్త్ర విభాగంలో విద్యార్థు 20 వేలు బహుమతిగా అం బిలకు ఉన్నత విద్యలో వ్యవస్థాపక నైపుణ్యాలు అంశంపై విశాఖ, అనకాపల్లి, ప్రత్యేక ప్రసంగం ఏర్పాటు చేశారు. తమిళ వారు ఈ పోటీల్లో పాల్గొనారు విశ్వవిద్యాలయం కామర్స్ మేనేజ్ మెంట్ విభాగం డీన్ ఆచార్య చంద్రమోహన్ మాట్లాడుతూ విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు పొందడానికి అవ సరమైన నైపుణ్యాలను పొందే విధానాలు వివరిం న్న తిరువీధి చారు. సామాజికపరమైన నైపుణ్యాలు ఉన్నవారికి అధిక ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం హరిబాబు, డాక్టర్ విభాగాధిపతి డాక్టర్ జి.వీర్రాజు, డాక్టర్ ఆచార్య షేన్ సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

# రక్షణరంగ ఉద్యోగులకు ఏయూ డిగ్రీలు

**29 రాష్ట్రాల రక్షణశాఖల అధికారులతో సమావేశం**

**ఏయూ అందిస్తున్న సహకారం పట్ల హర్షం వ్యక్తం చేసిన సైనికాధికారులు**

**ఏయూ న్యూస్, ఆగస్టు:** ఆంధ్రవిశ్వవిద్యాలయంతో 29 రాష్ట్రాలకు చెందిన రాజ్ సైనిక్ బోర్డ్, నేవీ, ఎయిర్‌ఫోర్స్ అధికారులు వర్చువల్ విధానంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వీరు ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్‌తో వివిధ అంశాలపై చర్చించారు. దేశ రక్షణ దళాలలో సేవలందించిన వారి విద్యార్హతలు, వృత్తి నైపుణ్యాలను పరిగణలోనికి తీసుకుని వారికి ఇంజనీరింగ్, ఆర్ట్స్, సైన్స్ కోర్సులలో డిగ్రీలు మంజూరు చేసే అంశంపై చర్చించారు. గతంలో చేసుకున్న అవగాహన ఒప్పందలో భాగంగా సైనికోద్యోగులకు డిగ్రీలు అందించాలని కోరారు. దీనికోసం ప్రత్యేకంగా ఒక ఆన్‌లైన్ విధానాన్ని సిద్ధం చేసినట్లు రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ తెలిపారు. సైనికోద్యోగలకు ఉన్నత విద్యను అందుకోవడానికి ఉపయుక్తంగా ఏయూ అందిస్తున్న సహకారం పట్ల సైనికాధికారులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో సైతం ఇదేవిధమైన సహకారాన్ని అందించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ డీన్ ఆచార్య కె.నిరంజన్, పరీక్షల విభాగం డీన్ ఆచార్య డి.వి.ఆర్ మూర్తి, కంప్యూటర్ సెంటర్ సంచాలకులు ఆచార్య భాస్కర రెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్, కంప్యూటర్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆశావాద దృక్పథంతో మెలగాలి



**ఏయూ న్యూస్, ఆగస్టు:** విద్యార్థులు ఆత్మవిశ్వాసం, ఆశా వాద దృక్పథంతో అడుగేయాలని ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత సూచించారు. ఆదివారం ఉదయం ఏయూ ప్లాటినం జూబ్లీ సమావేశ మంది రంలో ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఆధ్యాత్మికత వ్యక్తిని ఉన్నతంగా, దృఢంగా ఎదగడానికి దోహదపడుతుందన్నారు. లివింగ్ హనుమాన్ పుస్తక రచయిత డాక్టర్ పవనకు మార్ మిశ్రా మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఆధ్యాత్మిక భావాలు, మేధస్సును కలిగి ఉంటూ కర్మయోగిగా మారాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెం టర్ ఫర్ ఎమోషనల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ చల్లా కృష్ణవీర్ అభిషేక్, వేదాంత ఇన్స్టిట్యూట్ కు చెందిన డాక్టర్ ఎస్.సత్యనారాయణ, బిరేందర్ సింగ్ ఫరో త్యల్, బి.వి.కె.చైతన్య, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మిశ్రాను స్పిరిచ్యువల్ సైంటిస్ట్ అవార్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా అభిషేక్ రచించిన లార్డ్ హనుమాన్ – రామకక్కుర్రా పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించారు.

# డాక్టర్ సుబ్బయ్యను సత్కరించిన కామర్స్ హెడ్ ఆచార్య రవి

**ఏయూ న్యూస్, ఆగస్టు,** డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్, ఆంధ్ర యూనివర్సిటీలో టాలెంట్ ఆక్విజేషన్‌పై గెస్ట్ లెక్చర్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా సుధీర్ రాజా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు నుంచి హాజరై విద్యార్థులకు టాలెంట్ ఆక్విజేషన్ పై మెలకువలను తెలియజేసారు. తన యొక్క అనుభవాలతో ప్రస్తుతం ఉన్నటువంటి కాంపిటేటివ్ జాబ్ ఎన్విరాన్మెంట్లో టాలెంట్ కు ఉన్న ప్రాధాన్యతను వివరించి విద్యార్థులందరూ వారి వారి సబ్జెక్ట్స్ లో టాలెంట్ను పెంపొందించుకోవాలని తెలియజేశారు అకాడమిక్ తో పాటుగా మారుతున్న టెక్నాలజీని కూడా అందిపుచ్చుకొని ఉద్యోగాలను సాధించుకోవాలన్నారు. కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ జాలాది రవి, సౌత్ క్యాంపస్ ప్లేస్మెంట్ ఆఫీసర్స్ వి ఆర్ రెడ్డి, మోహన్ గణేష్, ప్రొఫెసర్ ఎన్ సాంబశివరావు మరియు డాక్టర్ సుబ్బయ్య సత్కరించారు.





# ఏయూ సందర్శించిన ఆచార్య క్రిస్టెన్ రుడిసిల్

**ఏయూ న్యూస్,ఆగస్టు,** ఆంధ్రవిశ్వవిద్యాలయం ను బౌలింగ్ గ్రీన్ స్టేట్ యూనివర్శిటి పాపులర్ కల్చర్ ఆచార్య క్రిస్టెన్ రుడిసిల్ సందర్శించారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డిని మర్యాదపూర్వకంగా ఆమె కలిసి అభినందనలు తెలిపారు. ఏయూ లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉండే విధంగా ప్రాజెక్టులు నిర్వహించడం అభినందనీయమని ఆచార్య క్రిస్టెన్ రుడిసిల్ వీసీ ప్రసాదరెడ్డిని అభినందించారు. ఈసందర్భంగా వీసీ వర్సిటి తరపున క్రిస్టెన్ రుడిసిల్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ డాక్టర్ జేమ్స్ స్టీఫెన్ పాల్గొన్నారు.



# ఆర్ట్స్ కళాశాలను పరిశీలించిన వీసీ ప్రసాదరెడ్డి

**నిరుపయోగంగా ఉన్న గదులను వెంటనే ప్రిన్సిపాల్‌కు స్వాధీనం చేయాలని ఆదేశం**

**ఆర్ట్స్ కళాశాల భవనంలో ఐఏఎస్ స్టడీ సెంటర్ ఏర్పాటుకు నిర్ణయం**

**టాయిలెట్స్, పెయింటింగ్, మరమ్మత్తులపైనా ఇంజనీరింగ్ సిబ్బందికి దిశానిర్దేశం**

**ఏయూ న్యూస్, ఆగస్టు:** ఆంధ్రవిశ్వ విద్యాలయం ఆర్ట్స్ కళాశాలను వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి శుక్రవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భవనం మెత్తం పరిశీలించారు. మూడు అంతస్థుల్లోను పలు గదులు ఖాళీగా ఉండటం, నిరుపయోగంగా ఉండటాన్ని గమనించారు. గతంలోనే ఈ గదులను ప్రిన్సిపాల్‌కు అప్పగించాలని చెప్పినా ఎందుకు అప్పగించలేదని సంబంధిత విభాగాధిపతులను ప్రశ్నించారు. వెంటనే ఖాళీగా ఉన్న గదులను ప్రిన్సిపాల్‌కు స్వాధీనం చేయాలని ఆదేశించారు.



ఆర్ట్స్ కళాశాల భవనంలో ఒక అంతస్థులో వర్సిటీ నుంచి సివిల్స్ వంటి యూపీఎస్సీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు ఉపయుక్తంగా ఒక ఐఏఎస్ స్టడీ సెంటర్‌ను నెలకొల్పాలని నిర్ణయించారు. మెదటి అంతస్థులో దీనికి అవసరమైన స్థలాన్ని నిర్ణయించి, సంబంధిత ఏర్పాట్లు చేయాలని రాజనీతిశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జి.వీర్రాజుకు సూచించారు. అన్ని విభాగాలకు ఉపయుక్తంగా ఒక అధునాత సెమినార్ హాల్‌ను నిర్మించాలని యూనివర్సిటీ ఇంజనీర్‌కు సూచించారు. విద్యార్థులతో మాట్లాడి, తరగతులు జరుగుతన్న విధానం స్వయంగా పరిశీలించారు. చారిత్రక ప్రాధాన్యత కలిగిన భవనంలో



అవసరమైన మరమ్మత్తు లను పూర్తిచేసే విధంగా ఇంజనీరింగ్ అధికారులకు దిశా నిర్దేశం చేసారు. భవనానికి నూతనంగా లిఫ్ట్ ఏర్పాటు చేస్తున్న స్థలాన్ని పరిశీలించారు. నూతనంగా నిర్మించిన టాయిలెట్స్ శుభ్రం చేయడానికి ప్రత్యేకమైన సిబ్బందిని నియమించాలని సూచించారు. అదే విధంగా విద్యార్థినుల రెస్ట్‌రూమ్‌లో వసతుల పెంపు, అధ్యాపకుల టాయిలెట్స్‌ని మార్పుచేయడం తదితర అంశాలపై ఇంజనీరింగ్ సిబ్బందికి పలు సూచనలు చేసారు. పెయిటింగ్ పనులు చేయించడం, అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి వెంట రెక్టార్ ఆచార్య కె.సమత, ప్రిన్సిపాల్ ఆచార్య ఏ.నరసింహారావు, యూనివర్సిటీ ఇంజనీర్ జి.శంకర రావు, ఆర్కిటెక్ భీమేష్ విభాగాధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# ఏయూ లైబ్రరీలో ఈ- బుక్స్, ఈ-జర్నల్స్ ప్రారంభం

**రూ 50 లక్షల వ్యయంతో అధునాతన వసతులు**

**గ్రంధాలయంలో త్వరలో ఏసీ రీడింగ్ రూమ్ ఏర్పాటుకు నిర్ణయం**

**నెలరోజుల్లో గ్రంధాలయం పూర్థిస్థాయిలో ఆధునీకరణ**

**ఏయూ న్యూస్, ఆగస్టు:** ఆంధ్రవిశ్వవిద్యాలయం డాక్టర్ వి.ఎస్ కృష్ణ గ్రంధాలయంలో నూతనంగా ఇ-బుక్స్, ఇ-జర్నల్స్ సదుపాయాన్ని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ప్రారంభించారు. శుక్రవారం ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన వీటిని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ త్వరలో గ్రంధాలయంలో నూతనంగా ఏ.సి రీడింగ్ రూమ్‌ని ఏర్పాటు చేస్తామన్నారు. రానున్న నెల రోజుల్లో ఏయూ గ్రంధాలయాన్ని పూర్తిస్థాయిలో ఆధునీకరించి, అభివృద్ధి చేసే పనులను పూర్తి చేస్తామన్నారు. డిజిటలైజేషన్ దిశగా అన్ని కోణాల్లో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. నూతనంగా అందుబాటులోకి వచ్చిన ఇ బుక్స్, ఇ జర్నల్స్‌ను విద్యార్థులు, ఆచార్యులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రంధాలయలో ఉన్న తాలపత్రాలను పూర్తిస్థాయిలో డిజిటలైజేష్ చేసి అందరికీ అందుబాటులో ఉంచామన్నారు. అదే విధంగా శోధ్‌గంగలో 185వ స్థానంలో ఉన్న ఏయూ నేడు 8వ స్థానానికి చేరిందన్నారు. ఐఏఎస్‌కు సిద్ధమయ్యే విద్యార్థులకు ఉపయుక్తంగా మూడు వేలకు పైగా మెటీరియల్స్ త్వరలో ఏయూకు అందుబాటులో రానున్నాయని, వీటిని గ్రంధాయలంలో విద్యార్థులకు ఉపయుక్తంగా ఉంచడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియోను ఉన్నత విద్యలో పెంచే విధంగా ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి పనిచేస్తున్నారన్నారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా విశ్వవిద్యాలయాలలో బోధన ఖాళీలు భర్తీ చేయడం జరుగుతోందన్నారు. ఒక్కసారిగా 3800 ఆచార్యుల ఉద్యోగాలు భర్తీ చేయడం చారిత్రాత్మకంగా నిలుస్తుందన్నారు. ఏయూలో బోధన ఖాళీల భర్తీలో కేవలం ప్రతిభకు మాత్రమే అవకావం ఇస్తామన్నారు. విశ్వవిద్యాలయం చారిత్రాత్మక మౌళిక వసతుల కల్పన జరుగుతోందని, వీటిలో కొన్ని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి ఇటీవల ప్రారంభించారన్నారు. అదే విదంగా వర్సిటీలో మూడు ప్రాంతాలలో ప్రత్యేకంగా పార్క్‌లను అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, గ్రంధాలయాధికారి ఆచార్య పి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.






# విద్యార్థులు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి – రిజిస్ట్రార్



**ఏయూ న్యూస్, ఆగస్టు :** విద్యార్థులు తమ భవిష్యత్తుకు ముందుగానే నిర్ణయించుకోవాలని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ పేర్కొన్నారు. ఏయూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషల్ వర్క్ విభాగంలో కెరీర్ అండ్ క్యారెక్టర్ డెవలప్ మెంట్ అనే అంశంపై మూడు రోజులు పాటు జరిగిన సదస్సు కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరైన సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు తమ చదువుపై మనస్సును పెట్టి చదవాలని, క్రమ శిక్షణ కల్గిన విద్యను అలవర్చుకోవాలన్నారు. అలాగే ఆంధ్రాయూనివర్శిటిలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం లో చదివిన ఏ విద్యార్థి అయిన ఉన్నత స్థానాలను అదిరోహిస్తారని నమ్మకం ఉండాలన్నారు. విద్యార్థులు ఎప్పటికప్పుడు తమ నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. ప్రస్తుతం వస్తున్న కాంపిటేషన్ లో విద్యార్థు అత్యధికంగా శ్రమించి గెలవాలని సూచించారు. డాక్టర్ కె. ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు నాయకత్వలక్షణాలు పెంచుకోవాలని సూచించారు. ఏయూ సోషల్ వర్క్ విభాగం ఆచార్యులు డాక్టర్ ఎస్. హరనాథ్, డివై రాము, పరిశోధకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్గానిక్ కెమిస్ట్రీ పుస్తకాన్ని ఆవిష్కరించి వీసీ



**ఏయూ న్యూస్,ఆగస్టు :** డిగ్రీ విద్యార్థులకు ఉపయుక్తంగా నిలచే సింథటిక్ ఆర్గానిక్ కెమిస్ట్రీ పుస్తకాన్ని టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సతీష్ కుమార్ రచించారు. ఈ పుస్తకాన్ని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి శనివారం తన కార్యాలయంలో ఆవిష్కరించి, పుస్తక రచయితను అభినందించారు. డిగ్రీ మూడవ సంవత్సరం విద్యార్థులకు ఉపయుక్తంగా ఈ పుస్తకాన్ని రచించినట్లు డాక్టర్ సతీష్ కుమార్ తెలిపారు.

# రాగింగ్‌తో విద్యార్థులు భవిష్యత్ నాశనం
## విశాఖ సివిల్ జడ్జ్ ఎంవి శేషమ్మ




**ఏయూ న్యూస్, ఆగస్టు, :** విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడితే విద్యా ర్థుల భవిష్యత్ నాశనం అవుతుందని విశాఖ సివిల్ జడ్జ్ ఎం.వి శేషమ్మ వెల్లడించారు. శనివారం ఉదయం ఏయూ డాక్టర్ బి.ఆర్. అంభేద్కర్ కళాశాలలో జిల్లా న్యాయ సేవా ప్రాదికార సంస్థ, లా కళాశాల సంయుక్తంగా ఆంధ్రప్రదేశ్ ర్యాగింగ్ నిషేధం చట్టం 1997 పై ప్రత్యేక అవగాహన సదస్సు ను లా కళాశాలలో జరిగింది. ఈసందర్భంగా న్యాయాధికారి ఎంవి శేషమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు ర్యాగింగ్ వలన జరిగే అనర్ధాలను వివరించారు. విద్యార్థులు ర్యాగింగ్ కు పాల్పడితే ఎటువంటి చట్టం విద్యార్థులపై అమలవుతుంతో వివరించారు. ఏయూ డాక్టర్ బి.ఆర్ ఆంబేద్కర్ కాలేజ్ ఆఫ్ లా ప్రిన్సిపాల్ ఆచార్య వి. విజయలక్ష్మి మాట్లాడుతూ యూనివర్శిటి గ్రాంట్ కమిషన్ రెగ్యులేషన్ ప్రకారం కళాశాలల్లో ర్యాగింగ్ చేయడం చాలా తప్పని, ర్యాగింగ్ విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. ర్యాగింగ్ కు ఎవరైనా విద్యార్థి పాల్పడితే జీవితానికి సరిపడే శిక్షలు వచ్యాన్నారు. విద్యార్థులు ర్యాగింగ్ కు దూరంగా ఉండాలని సూచించారు. నాల్గవ అదనపు చఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కె.వి. ఎల్ హిమబిందు మాట్లాడుతూ భారతదేశంలో మహిళలు సమానత్వం తోపాటు గౌరవం పునర్దురించాల్సి ఉందన్నారు. కళాశాల్లో విద్యార్థిణిలు, విద్యార్థులు ర్యాగింగ్ కు దారంగా ఉండాలని, విద్యార్థులందరు కుటుంబ సభ్యులుగా మెలగాలని సూచించారు.ర్యాగింగ్ వలన ఎందరో విద్యార్థుల భవిష్యత్ నాశనం అయిందన్నారు. ర్యాగింగ్ చేసిన వారు, ర్యాగింగ్ కు చేసేటప్పుడు ప్రోత్సహించిన వారికి సైతం శిక్ష ఉంటుందన్నారు. కళాశాలల్లోను, బస్సు ప్రయాణం,క్రీడా మైధానాలు, తదితర ప్రాంతాల్లో ర్యాగింగ్ కు పాల్పడితే వారిపై న్యాయస్థానం విధించిన యాక్టలు అమలవుతాయన్నారు. ఆచార్యవి పద్మావతి, డాక్టర్ కె. ప్రభాత్, బి. హరివెంకటరమణ, కె. మురళీధర్, లక్ష్మీ రాంబాబు, ఆచార్య కె.సీతామాణిక్యం, డాక్టర్ కె. పల్లవి, డాక్టర్ ఎల్‌వి.కె ప్రసాద్, ఉపాధ్యాయులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ANDHRA UNIVERSITY**
**SCHOOL OF DISTANCE EDUCATION**
**(Programs Entitled by the Distance Education Bureau, UGC, New Delhi)**

**ADMISSION NOTIFICATION FOR THE ACADEMIC YEAR 2023-2024**

Online Applications are invited from the candidates for Admission into the following Online U.G & P.G Programs in School of Distance Education, Andhra University, Visakhapatnam, A.P. for the Academic Year 2023 - 2024.

**Online P. G. Programs:**
1. MBA
2. MCA
3. M.Com.
4. M.A. (HRM)
5. M.Sc.(Psychology)
6. M.A. Economics
7. M.A. (J&MC)
8. M.A. English
9. M.A. Political Science
10. M.A. Sociology

**Online U. G. Programs:**
1. B.A. (History,Economics,Politics)
2. B.Com.
3. B.Com. (Accountancy)

**Note : Apprenticeship Embedded Degree Programs are offered for B.A., B.Com, M.Com, M.A. (Economics) & M.A. (Political Science) Programs**

For admissions details, eligibility, fee, duration etc.,
Visit: www.andhrauniversity.edu.in.
**Ph:0891-2754966, 2844162/2844164**

**Applications Online submission link opens from ....... 05-08-23**
**Last date for Online submission of Applications ....... 31-08-23**

**Visakhapatnam, Dt: 03-08-2023** **DIRECTOR**

# పుస్తకరూపంలో వైఎస్ఆర్ జీవిత చరిత్ర




## అనంతపురం వాసి టి.రామ్మోహన్‌రెడ్డి వెల్లడి

**ఏయూ న్యూస్,ఆగస్టు:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వై.ఎస్ రాజశేఖర రెడ్డి జీవిత చరిత్రను పుస్తక రూపంలో తీసుకువస్తున్నట్లు అనంతపురంకు చెందిన టి.రామమోహన్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన ఏయూను సందర్శించి, తాను రచిస్తున్న పుస్తక విశేషాలను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డికి వివరించారు. మహానేత మరణానంతరం ఆయన విగ్రహాన్ని ఏయూలో నెలకొల్పిన సందర్భాన్ని తెలుసుకుని తాను ఏయూకు రావడం జరిగిందన్నారు. దేశ వ్యాప్తంగా వివిధ సందర్భాలను, సంఘటనలను ఈ పుస్తకంలో తాను పొందుపరచడం జరుగుతోందని వివరించారు. త్వరలో దీనిముద్రణ పూర్తిచేసి ఏయూకు అందిస్తానన్నారు.

Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422